క్లుప్తంగా

బాధిత కుటుంబానికి పరామర్శ



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీపీ అనూషదేవి

చింతపల్లిరూరల్: మండలంలో ఆదివారం జరిగిన ఆటో ప్రమాదంలో కొమ్మంగికి చెందిన పనసల రామారావు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం స్థానిక ఎంపీపీ కోరాబు అనూషదేవి నర్సీపట్నం ఏరియా ఆస్పత్రి వద్ద మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

చలివేంద్రం ప్రారంభం



రేఖపల్లిలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్

వీఆర్ పురం: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కూడళ్లలో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని తహసీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్ అన్నారు. రెవెన్యూ సిబ్బంది సహకారంతో రేఖపల్లి జంక్షన్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఎస్‌కె హారూన్

కొయ్యూరు: మండలంలోని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ధరిత్రి దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్‌కె హారూన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రోజురోజుకు భూతాపం పెరుగుతుండడంతో మానవాళి జీవనం కష్టంగా మారుతోందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. అధ్యాపకులు కృష్ణ, కుమారి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరాముని పట్టాభిషేకం



కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

సీలేరు: సీలేరులో గత ఐదు రోజులుగా జరుగుతున్న శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా సోమవారం శ్రీ రాముని పట్టాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సీలేరు పురవీధుల్లో సీతమ్మ వారి సారెను ఊరేగించారు. అనంతరం శ్రీ పుష్పాయాగం నిర్వహించి స్వామివారి పవళింపు సేవతో శ్రీరామనవమి ఉత్సవాలు ముగిసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గోతిలో పడి పశువు మృతి



గోతిలో పడి మృతి చెందిన పశువు

కొయ్యూరు: మండలంలోని పలుచోట్ల బీఎస్ఎన్ఎల్ కేబుల్ వేసేందుకు తీసిన గోతులను పూడ్చక పోవడంతో పశువులు వాటిలో పడి మృతిచెందుతున్నాయని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీడికోటలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేసేందుకు ఎం.భీమవరం నుంచి చీడికోటకు కేబుల్ వేసేందుకు గోతులు తీశారు. గొలిసింగి అబ్బులకు చెందిన ఆవు ఆదివారం సాయంత్రం ఆ గోతులో పడి ఊపిరాడక మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ఐటీడీఏ ఉన్నతాధికారులు స్పందించి ఆయా గోతులను పూడ్చాలని, బాధిత రైతులను ఆదుకోవాలని కోరారు.

సర్కారు బడులే టాప్



వైష్ణవి (577)
లోకేష్ (571)



వసుంధర (570)
సత్యభాను ప్రియ(567)
సాయి (561)
విజయ్‌కుమార్ (559)
హర్షిత (559)
కావ్యశ్రీ (555)
ఆదిలక్ష్మి (554)
జుబేదా (545)



స్నేహశ్రీ (553)
రమ్యశ్రీ సాయి (552)
శృతి (551)
సురేష్ (550)
ఉద్ధవ్ (550)
ఈశ్వర్ శ్రీ సాయి (549)
దివ్యస్వరూపారాణి (548)
రాఘవులు దొర (540)



బాలనాయక్ (531)
శిరీష (530)
మౌనిక (513)
నవదీప్ (526)
ఎ.జ్యోత్స్న (512)
పద్మావతి (540)
సురేష్ రెడ్డి (541)
యామల (533)

- ప్రైవేట్‌కు దీటుగా టెన్త్ ఫలితాలు
- ఉత్తమ విద్యార్థులకు అభినందనలు

అరకులోయ రూరల్: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల, గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థులకు దీటుగా ప్రతిభ చూపా రు. అత్యధిక మార్కులు సాధించిన గిరిపుత్రులు ఔరా అనిపించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే .. నాడు– నేడు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యున్నత ప్రమాణాలతో బోధనకు ప్రాధాన్యం ఇచ్చింది. దీంతో పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం కూడా గణనీయంగా పెరిగింది. ఇందుకు నిదర్శనం సోమవారం విడుదలైన పరీక్ష ఫలితాలే.. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు. మండలంలోని 13 పాఠశాలకు చెందిన 715 మంది పరీక్షలు రాయగా, 534 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు తెలిపారు. స్పోర్ట్స్ పాఠశాలకు చెందిన బాలనాయక్(531 మార్కులు) మండల టాపర్‌గా నిలిచారు.

ముంచంగిపుట్టు: మండలంలో 402 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 360 మంది విద్యార్థులు పాసై 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు తెలిపారు.కిలగడా కేజీబీవీ విద్యార్థిని అరిసెల శిరీష 530 మార్కులతో టాపర్‌గా నిలచింది.

హుకుంపేట: మండలంలో 656 మంది పరీక్షలు రాయగా 542 మంది విద్యార్థులు పాసై, 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని గుమ్మడి మౌనిక 513 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

అనంతగిరి: మండలంలోని 672 మంది పరీక్షలు రాయగా 615 మంది విద్యార్థులు పాసైనట్టు అధికారులు తెలిపారు. గుమ్మకోట గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి జి.భార్గవ్ 563 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు.

పెదబయలు: మండలంలోని 606 మంది పరీక్షలు రాయగా 572 మంది విద్యార్థులు పాసై 91.93 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవోలు జి.పుష్ప, కొమ్ము కృష్ణమూర్తి , ఏటీడబ్ల్యూవో కె.స్వర్ణలత తెలిపారు. గెమ్మెలి విజయ్‌కుమార్ (559), రమ్య శ్రీ(552) మార్కులు సాధించారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని 654 మంది పరీక్షలు రాయగా 631 మంది విద్యార్థులు పాసై 94.48 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో సత్యనారాయణ చెప్పారు.

జి.మాడుగుల: మండలంలోని 515 మంది పరీక్షలు రాయగా 512 మంది విద్యార్థులు పాసై 90 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఎంఈవో సీహెచ్. బాబూరావు పడాల్ చెప్పారు. గురుకుల పాఠశాలకు చెందిన జి.నవదీప్ 526 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు.

కొయ్యూరు: మండలంలోని 463 మంది పరీక్షలు రాయగా 459 మంది విద్యార్థులు పాసై 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్, ప్రిన్సిపాల్ మోహన్‌చైతన్య తెలిపారు. బి.చైతన్యసాయి 561 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు.

చింతపల్లిరూరల్: మండలంలో 604 మందికి 592 మంది విద్యార్థులు పాసై 98 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఎంఈవో పనసల ప్రసాద్,ఏటీడబ్లూవో జయనాగలక్ష్మి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.జ్యోత్స్న 512 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

సీలేరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గురుకుల పాఠశాలకు చెందిన వరుణ్ సందేశ్ 517 మార్కులు సాధించాడు.

రంపచోడవరం: మండలంలో 764 మంది పరీక్షలు రాయగా 720 మంది విద్యార్థులు పాసైనట్టు ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు చెప్పారు. స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థి పి.దీపిక నాగ సత్యశ్రీ 537 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

అడ్డతీగల: మండలంలోని 387 మందికి 362 మంది విద్యార్థులు పాసైనట్టు అధికారులు తెలిపారు. జెడ్పీ పాఠశాలకు చెందిన జక్కా వైష్ణవి 577 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

రాజవొమ్మంగి: మండలంలోని 439 మంది పరీక్షలు రాయగా 410 మంది విద్యార్థులు పాసై 93 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఎంఈవో సూరయ్యరెడ్డి చెప్పారు. గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన పెదపాటి యామల 533 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

చింతూరు: మండలంలోని 502 మందికి గాను 429 మంది విద్యార్థులు పాసై 87.07 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో లక్ష్మీనారాయణ తెలిపారు. జెడ్పీ పాఠశాలకు చెందిన వేలు వసుంధర 570 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండలంలోని మోతుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు.

ఎటపాక: మండలంలోని 286 మంది పరీక్షలు రాయగా 272 మంది విద్యార్థులు పాసై 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవోలు నీలి బాలరాజు, సరియం రాజులు తెలిపారు. సీతాపురం జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థిని పి.శృతి 551 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

మారేడుమిల్లి: మండలంలోని 308 మంది పరీక్షలు రాయగా 301 మంది విద్యార్థులు పాసై 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు అదికారులు తెలిపారు. స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలురు ఆశ్రమ పాఠశాలకు చెందిన టి.ఈశ్వర శ్రీసాయి 549 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు.

గంగవరం: మండంలోని 251 మంది పరీక్షలు రాయగా 243 మంది పాసై 96.81 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో–2 టి.మల్లేశ్వరరావు తెలిపారు. వేములోవ గగిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని బి.కావ్యశ్రీ 555 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

వీఆర్ పురం: మండలంలోని పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో వి.వి.లక్ష్మీనారాయణ చెప్పారు. స్థానిక జెడ్పీ పాఠశాలకు చెందిన పద్మావతి 540 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

దేవీపట్నం: మండలంలోని పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 98.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో బాలుదొర తెలిపారు.

ఇందుకూరుపేట జెడ్పీ పాఠశాలకు గొర్రిల లోకేష్ 571 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.

కూనవరం: మండలంలోని పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో నీలి బాలరాజు చెప్పారు. కోతులగుట్ట ఏపీఆర్ గురుకుల పాఠశాలకు చెందిన బొగ్గా హర్షిత 559 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

వై.రామవరం: మండలంలోని పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో కె.తాతబ్బాయిదొర చెప్పారు. డొంకరాయి జెడ్పీ పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు తెలిపారు. డొంకరాయి జెడ్పీ పాఠశాలకు చెందిన గిరిరత్నం బొడ్డు స్నేహశ్రీ 553 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

నామినేషన్లకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు



ఎల్లవరంలోని సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు, ఎంపీ అభ్యర్థి తనూజారాణి



ర్యాలీగా నామినేషన్‌కు వెళ్తున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం

అడ్డతీగల: రంపచోడవరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాగులపల్లి ధనలక్ష్మి నామినేషన్ కోలాహలంగా జరిగింది.ఎమ్మెల్సీ అనంతబాబు సారథ్యంలో ఎంపీ అభ్యర్థిని గుమ్మా తనూ జారాణి వెంట రాగా సోమవారం పార్టీ శ్రేణులతో కలసి వెళ్లారు. ఇందులో భాగంగా తొలుత అడ్డతీగల మండలం ఎల్లవరంలోని సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. అనంతరం పార్టీ శ్రేణులతో కూడిన భారీ కాన్వాయ్‌తో రంపచోడవరం వెళ్లారు. పార్టీ పతకాలు చేతబూని మోటార్ సైకిళ్లు, వివిధ వాహనాల్లో నేతలను అనుసరించారు.

చింతూరు: రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా నాగులపల్లి ధనలక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి చింతూరు మండలం నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఎమ్మెల్సీ అనంతబాబు నాయకత్వంలో గతంలో కంటే భారీ మెజార్టీతో ధనలక్ష్మి గెలుపునకు కృషి చేస్తామని పలువురు నాయకులు చెప్పారు. జెడ్పీటీసీ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, కో–ఆప్షన్ మెంబర్ ఎండీ అక్బర్‌అలీ, సొసైటీ చైర్మన్ విజయ్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, నాయకులు కృష్ణ, రాంప్రసాద్, ఖాదర్‌షరీఫ్, ప్రవీణ్, రాజు తదితరులున్నారు.



చింతూరు నుంచి నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు



పెదబయలు నుంచి నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరిన నాయకులు



నామినేషన్‌కు తరలివెళ్తున్న నాయకులు

పెదబయలు: పాడేరులో సోమవారం జరిగిన అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం నామినేషన్ కార్యక్రమానికి మండల నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. హుకుంపేట నుంచి పాడేరు వరకు జరిగిన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జై జగన్ నినాదాలు చేశారు.

అరకులోయ రూరల్: అరకు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం సోమవారం పాడేరు జిల్లా కేంద్రానికి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీతో ఎన్నికల నామినేషన్‌కు తరలివెళ్లారు. అరకులోయ మండల కేంద్రం నుంచి అరకు, డుంబ్రిగుడ, అనంతగిరి, మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు వెళ్లారు. జై జగన్ నినాదాలతో పరిసర ప్రాంతాలన్నీ మార్మోగాయి. మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్, మల్లేశ్వరరావు, స్వామి, ఎంపీపీలు ఉషారాణి, ఈశ్వరి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాయకులు చిన్నారావు, అశోక్ కుమార్, శెట్టి అప్పాలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు



హెచ్‌ఎం రామారావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రాజవొమ్మంగి: మండలంలోని కొత్తకింద్ర ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తు ఉద్యోగ విరమణ చేసిన చోడి రామారావును సహచర ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హెచ్‌ఎం రామారావు చేసిన సేవలను కొనియాడారు. ఆయన నాలుగుసార్లు ఐటీడీఏ నుంచి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డులు అందుకోవడం విశేషమన్నారు. కార్యక్రమంలో రామారావు, లక్ష్మి దంపతులను పూలమాలలతో సత్కరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజవొమ్మంగి: మండలంలోని రాజవొమ్మంగి, అప్పలరాజుపేట గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.దివాకరరావు తెలిపారు. జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడుతుండడంతో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వై.రామవరం: మండల కేంద్రం మినహా మండలంలోని యార్లగడ్డ. పి.ఎర్రగొండ, పనస్థలపాలెం, చవిటిదిబ్బలు తదితర 11 పంచాయతీల పరిధిలోని (దిగువ ప్రాంతాల్లో) 90 గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ యూసఫ్ తెలిపారు. పలు ప్రాంతాల్లోని విద్యుత్ లైన్‌ల మరమ్మతు పనుల కారణంగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రికెట్ టోర్నీను ప్రారంభిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు, నాయకులు

పాడేరు : క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు స్పష్టం చేశారు. మండలంలోని గబ్బంగి పంచాయతీ పనసపల్లి గ్రామంలో ఈనెల 28 నుంచి జరుగనున్న పోతురాజు జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నీను సీదరి రాంబాబుతో పాటు నాయకులు సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించి క్రీడకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఆటల పోటీలు నిర్వహిస్తోందన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. ఈ టోర్నీలో 22 జట్లు పాల్గొంటున్నాయని, విజేత జట్లకు నగదు బహుమతితో పాటు షీల్డ్‌లను అందజేస్తామని సర్పంచ్ గొల్లోరి నీలకంఠం చెప్పారు. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు దూసురి సన్యాసిరావు, ఏఎంసీ చైర్మన్ కె.సూరిబాబు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వనుగు బసవన్నదొర, వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగ జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యుడు కె.నర్సింహమూర్తి, సర్పంచ్ వంతాల రాంబాబు, నాయకులు నాగరాజు, సూర్యానారాయణ, బొంజుబాబు, కన్నాపాత్రుడు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం



మగతపాలెంలో స్థానికులతో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు

జి.మాడుగుల: మండలంలో గడుతూరు పంచాయతీ కుడ్డంగి, గొడ్డ, గతూరు, మగతపాలెం గ్రామాల్లోను, పెదలొచలి పంచాయతీ పలు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండంనాయుడు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా అసెంబ్లీ కో–కన్వీనర్ సాగిన లక్ష్మణ్, నాయకులు బాబు, చంద్రపతి, చిన్నయ్య, లక్ష్మణరావు, శంకర్‌రావు, సూరిబాబు, సోమినాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ చిట్టిబ్బాయి

పాడేరు రూరల్(హుకుంపేట): ప్రపంచ భాష దినోత్సవం సందర్భంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లిష్, హిందీ, తెలుగు తదితర భాషల యొక్క ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు వీలైనన్ని భాషలు నేర్చుకునేందుకు ప్రయత్నించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రసూల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమో శివ రుద్రాయ



సింహాచలం: అడవివరం దరి విజినిగిరిపాలెంలోని ఉమాచంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామికి విశేషంగా అభిషేకాలు, పూజలు జరిగాయి. అడవివరం, విజినిగిరిపాలెం,కృష్ణానగర్ తదితర ప్రాంతల నుంచి భక్తులు తరలివచ్చి పరమేశ్వరుడికి అభిషేకాలు, పూజలు చేశారు. ఉమాదేవి అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్‌కృష్ణ శర్మ పూజలు నిర్వహించారు.

వ్యర్థాల నుంచి భూమిని కాపాడుకోవాలి

మాకవరపాలెం: భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మండలంలోని హెచ్‌ఎం కె.రాము అన్నారు. సోమవారం తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఎర్త్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మానవకారకాల కారణంగా భూమికి పొంచిఉన్న ముప్పును విద్యార్థులకు వివరించారు. ప్రధానంగా ప్లాస్టిక్, పాలిథిన్, ఎలక్ట్రానిక్ వ్యర్థాల కారణంగా భూమి డంపింగ్ యార్డుగా మారిపోయిందన్నారు. భూమిని కాపాడుకునేందుకు నేటి తరం విద్యార్థులతో పాటు అందరిపైనా అందని కోరారు. అనంతరం ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు సంతోష్, లోవరాజు, నారాయణరావు పాల్గొన్నారు.

గంగాలమ్మతల్లి గర్భగుడి ముఖద్వారం ఏర్పాటు



గర్భగుడి ముఖద్వారం పనులు చేపడుతున్న దృశ్యం

మునగపాక : మూలపేటలో నిర్మిస్తున్న గంగాల మ్మ తల్లి గుడి నిర్మాణంలో భాగంగా సోమ వారం గర్భగుడి ముఖద్వారం ఏర్పాటు పను లు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మునగపాక కు చెందిన దొడ్డి స్వర్గీయ దొడ్డి అప్పారావు, చినతల్లి కుమారులు గణేష్, రమణ, గోవిందరావు కుటుంబ సభ్యులు రూ.60వేలతో ముఖద్వారానికి అయ్యే ఖర్చును భరించారు. ఈ మేరకు ప్రత్యేక పూజల నడుమ ముఖద్వారం ఏర్పాటు పనులు ఆలయ నిర్వాహకుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.

నేడు స్వామికి చందనాలంకరణ

అనకాపల్లి: స్థానిక గవరపాలెం కొబ్బరితోటలో గల శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో స్వామికి మంగళవారం తెల్లవారుజామున చందన అలంకరణ, జరుగుతుందని ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటలకు శ్రీలక్ష్మీ ఆండాళ్ అమ్మ వారికి పంచామృతాభిషేకాలు, సాయంత్రం దీపాలంకరణ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.